# ప్రార్థన

## 6వ పాఠము : ప్రార్థన

నా జీవితములో ప్రార్థన ఎంత ప్రాముఖ్యమైనది ?

5,6,7 పుటలను మాత్రము తిరిగి పంపుము.

క్రైస్తవుడు తన ప్రార్థనా జీవితమును బట్టి ఎంత బలవంతుడో ఎరుగగలమని ఒకప్పుడు ఒకరు తెలియచేసి యున్నారు. దీని యందొక గొప్ప సత్యము ఇమిడియున్నది, ఎందుకనగా ప్రార్థన ద్వారా దేవునితో నేరుగా సంభాషించగలము. బైబిలు చదువుచున్నప్పుడు దేవుడు నీతో మాట్లాడు చున్నాడు. అట్లే ప్రార్థించునపుడు నీవు దేవునితో మాట్లాడుచున్నావు. సరియైన సంబంధము లేకుండా ప్రభువైన యేసుక్రీస్తుతో నీ వ్యక్తిగతమైన సంబంధము అభివృద్ధి చెందదు.

సరియైన ప్రార్థనా జీవితపు సూత్రము ద్వారా ఒక వ్యక్తి దేవునితో సంబంధము కల్గియుండవలెననెడిదే ఈ పాఠము యొక్క ఉద్దేశ్యము. అందును బట్టియే అట్టివాని జీవితములో ఇట్టి సంబంధమును తేటగాను, శక్తివంతముగాను యెరుగునట్లు వీటిని తెలియపరచు చుంటిమి.

1) ప్రార్థన యొక్క ఉద్దేశ్యమేమిటి ?

ఎ) నీ కొరకై ఆయన కదిలించబడుట గాని తన మనస్సును మార్చుకొనుటగాని కాదు. ఆయన చిత్తమునకు నీవు మాత్రమే స్థిరపడునటువంటిది.

బి) సరియైన ప్రార్థనా జీవితము నీ హృదయమునకు తలంపులకు శాంతిని (సమాధానమును) సమకూర్చును. ఫిలిప్పీ 4 : 6,7

సి) నిన్ను ఆయనకు సమీపమునకు నీ ప్రతి అవసరతను తీర్చునట్టి ఆయన సమృద్ధి నిరూపించబడునట్లుగా ఆయన సమీపమునకు నిన్ను కొనిపోగలదు.

1) నీ జీవితపు ప్రతి భాగమునందును దేవుడు కార్యము చేయుటకు సిద్ధముగా నున్నాడు. నీవడుగక మునుపే నీకు అక్కరగా నున్నవేవో ఆయన ఖచ్చితముగా (సంపూర్ణముగా) ఎరిగి యున్నాడు. మత్తయి 6:8

2) నీవు ఆయనతో కలిసికొనుటకు నిన్ను ఆయన తన సమీపమునకు ఆకర్షించుకొనుటకు గాను కొన్నిసార్లు నీ జీవితములో కావలసిన అవసరతలను అనుమతించును.
కీర్తనలు 50 : 15

3) నీ ప్రతి అవసరత తీర్చబడునట్టియు, ఇంక ఏ అవసరత (దేవునికి కు డా) లేనట్టియు సమయము నీ జీవితములో చాలా ప్రమాదకరమైనది.
ప్రకటన 3 : 16,17

4) నిన్ను దీవించుటకును ప్రభువైన యేసు క్రీస్తు మరియు ఆయన కృప మాత్రమే నీ ఏదైన అవసరత అనిగ్రహించగల్గుటమూ అట్టి స్థానమునకు నిన్ను ఆయన దారిలో వుండుటకు ఇట్టి అవసరతలు నీయందు కల్గునట్లుగా ఆయన అనుమతించును.
2 కొరింథీ. 12 : 7-10.

5) ఇందును బట్టియే నీ జీవితపు కష్టకాలముతో పాటుగా ప్రతి విషయమునందును ఆయనకు కృతజ్ఞతలు చెల్లింపబద్ధులమై యున్నాము.
1 థెస్స. 5 : 18.

6) ఎడతెగని ప్రార్థనా అలవాటును అలవర్చుకొని అభివృద్ధి పరుచుకొనుట ఎంతో అవసరము. అట్టి నీ కష్ట సమయము ప్రార్థన ద్వారా దేవుని యొద్దకు చేర్చబడుట నీ ప్రథమ ప్రక్రియయై యుండును.
1 థెస్స. 5 : 17.

నేనెట్లు ప్రార్థన చేయాలి ?

ఎ) ప్రథమముగా రోమా 8 : 26,27 లో తేటగా తెలియ పరచబడినట్లు మనము యుక్తముగా ఎట్లు ప్రార్థన చేయవలెయునో దేని కొరకు ప్రార్థన చేయుట మనకు తెలియదు కాని నీయందు నివసించు పరిశుద్ధాత్మ ప్రార్థనలో నీ కొరకై విజ్ఞాపన చేయును.

బి) కాని వాటి నిమిత్తమై కొన్ని ప్రాథమిక మార్గ సూత్రములు గలవు.

1) ఎల్లప్పుడు ప్రార్థించండి. ప్రార్థనను జీవితావసరముగా అలవర్చుకొనుడి.
1 థెస్స. 5 : 17 లూకా 18 : 1.
2) పదే పదే ఒకే మాటలను ఉచ్ఛరించకండి.
మత్తయి 6 : 7.
3) స్నేహితునివలె సంభాషించు. ఆయన నీ స్నేహితుడు.
యోహాను 15 : 13-14 నిర్గమ. 33 : 11 సామెతలు 18 : 24.
4) దేవునితో నీకు వ్యక్తిగతమైన సంబంధము నేరుగా యున్నదని గ్రహించుము. దేవునితో మాట్లాడుటకు వేరొక వ్యక్తి ఉండవలసిన పనిలేదు.
1 తిమోథీ. 2 : 5 ఎఫెసీ 2 : 18.

సి) జీవితములో ప్రభువైన యేసు క్రీస్తుతో ప్రాథమిక సంబంధము కల్గియుండుట. ప్రథమ కర్తవ్యముగా ఉంచుకొనుము.
యోహాను 15 : 7

డి) నీ ప్రార్థనా జీవితమును ఆటంకపరచు కొన్ని సంఘటనలు :

1) ఒప్పుకొనని పాపము — యెషయా 59 : 1-2 కీర్తనలు 66 : 18
2) క్షమించలేని ఆత్మ. — మత్తయి 6 : 14-15.
3) నీతోటి పాలిభాగస్తులతోను మరియు ఇతరుల యెడలను యుందు అసూయ (చేదు స్వభావము) — 1 పేతురు 3 : 7.
4) అడుగక యుండుట. — యాకోబు 4 : 2.
5) స్వార్థములో లేక చెడ్డ తలంపులతో అడుగుట. — యాకోబు 4 : 3 సామెతలు 21:13.
6) దేవుని వాక్యము యెడల అలక్ష్యము. — సామెతలు 28 : 9.

3. 1వ తిమోతి 2 : 1 ప్రకారము ప్రార్థన యొక్క ప్రాథమిక విధానములు చాలా కలవు. వాటిలో కొన్నిటిని ఇచ్చుట పొందుపరచి యున్నాము.

ఎ) **స్తుతి** : దేవుడు ఏమైయున్నాడో, ఎవరై యున్నాడో మన నోటి ద్వారా గుర్తించుట (ఉచ్ఛరించుట), ఆయన గుణాతిశయమును బట్టియు, లక్షణములను బట్టియు ఆయనను స్తుతించుట.
కీర్తనలు 34 : 1 50 : 23.

బి) **కృతజ్ఞతా స్తుతులు చెల్లించుట** : నీ జీవితములో నీకు ప్రియులైన వారి జీవితములందు ఆయన అనుగ్రహించిన ప్రార్థనకు తగిన జవాబుల నిమిత్తమై కృతజ్ఞతతో వ్యక్తిగతమైన దీవెలను బట్టి కృతజ్ఞతలు తెలియచేయుట. — కీర్తనలు 100 : 4 1 థెస్స. 5 : 19.

సి) **ఒప్పుకొనుట** : మన జీవతమునందు దేవునికిష్టుదై ఉండ కు దని సంఘము పరిశుద్ధాత్ముడు మన జ్ఞాపకమునకు తెచ్చినపుడు సమ్మతించుట మన పాపములను కప్పివేయుట గాని అలక్ష్యము చేయుట గాని కాకుండా వాటిని ఒప్పుకొనుట. — 1 యోహాను 1 : 9 సామెతలు 28 : 13.

డి) **విజ్ఞాపన** : ఇతరుల యొక్క అవసరతల నిమిత్తమైన ప్రత్యేకమైన ప్రార్థనలు.
రోమా 1 : 9 1 సమూయేలు 12 : 23.

ఇ) **విన్నపములు** : నీ స్వంత జీవితమునందు నీకున్న అవసరతలు నీకున్న జాగ్రత్తలను గూర్చిన ప్రత్యేకమైన ప్రార్థనలు. — మత్తయి 6 : 11.

బి) ప్రార్థనా జవాబుల జాబితా తయారు చేసుకొనుట కూడ అత్యంత ప్రాముఖ్యమైనది. అట్టిది దేవుని యందు మనకు గల విశ్వాసమునకు బలము చేకూర్చగలదు.



5. ప్రాథమిక ప్రశ్నలు :

ఎ) నా ప్రార్థనలన్నింటికి దేవుడు జవాబిచ్చునా ?

అవును ఇచ్చును. కాని ఎల్లవేళలా నీవు కోరినట్లుగా కాదు. మరియు నీవు కోరిన సమయునందు కూడా కాదు. మొదటి పాఠమునందు మనము నేర్చుకొనినట్లుగా దేవుడు మన పరలోకపు తండ్రి. ఆయన మార్గములన్నియు పరిపూర్ణమైనవి. ఆయన అనంత విజ్ఞానము నందు కొన్ని సార్లు ప్రార్థనకు లభించే ఉన్నత జవాబు "కాదు" - "సమయమింకను రాలేదు". ఆ సమయముయందు నీవు చేయవలసినది ఆయనను నమ్ముకొనుటయే.

బి) ఇతరుల నిమిత్తమైన ప్రార్థన ఎంత ప్రాముఖ్యమైనది ?

1. రోమా 1 : 9 ప్రకారము పౌలు ఇతరుల నిమిత్తమై ఎడతెగక ప్రార్థించి యున్నాడు. మరియు అనేక సందర్భముల యందు ప్రార్థనను కోరియున్నాడు. హెబ్రీ 13 : 18 2 థెస్స. 3 : 1.

2. ఇతరుల నిమిత్తమై ప్రార్థించకుండ యుండుట దేవునికి విరుద్ధమైనదని సమూయేలు తెలియచేసి యున్నాడు. 1 సమూయేలు 12 : 23.

3. 60 సం॥ల వయస్సు వచ్చు వరకు ఎట్లు ఒక ఆంగ్ల బోధకుడు జార్జి ముల్లర్ ఇతరుల రక్షణార్థమై ప్రార్థించిన విధము మనకు మార్గదర్శకం. ఆయన మరణించి నప్పుడు ఇంకను అనేకులు తప్పిపోయారు. ఏది ఏమైనప్పటికిని కొంత మంది భూస్థాపన సమయమునందు రక్షింపబడిరి. మరుసటి సంవత్సరములోనే అనేకులు రక్షణపొందిరి. వారందరు ప్రభువును ఎఱుగ గల్గిరి.

4. ఆ విధముగనే కొనసాగనిమ్ము. నీ ప్రార్థనల సంపూర్ణ ఫలితము నీ జీవిత కాలములో పూర్తిగా తెలియబడదు.

సి) నేనెప్పుడు ప్రార్థించాలి ?

ఎల్లప్పుడు మనము ప్రార్థనాసక్తి కల్గియుండాలి. ఏ సమయమైందననూ, ఏ సందర్భమునందైనను ప్రార్థించుటకు స్వేచ్ఛను కల్పించుకొనవచ్చును. ఏది ఏమైనను ప్రార్థనలో దేవునిని క్రమముగా కలిసికొనుటకు ప్రతి దినము ఒక ప్రత్యేకమైన సమయమును ఏర్పరచు కొనవలసి యున్నది. మన దిన చర్యలో దీనికి అత్యున్నతమైన ప్రాధాన్యత ఇవ్వవలయును. మన క్రైస్తవ జీవితము నందు మన పరలోకపు తండ్రితో సంభాషించుటకు ముఖ్యమైనదియు, ప్రధానమైనదియు మరొకటి ఉండకూడదు.

# ప్రార్థన - 6వ పాఠము



పేరు : ........................................

1. ప్రార్థన సిద్ధింపజాలనిది ఏది ?

2. మంచి ప్రార్థనా జీవితపు ఫలితమేమి ?

3. ప్రార్థన నిన్ను దేవునికి సమీపముగా నుంచును.

నీ సమస్త అక్కరలను తీర్చునట్లుగా ఆయన తన సమృద్ధిని నిరూపించుకొనగలడు. ఈ క్రింది వచన భాగములు దేవునిని గూర్చియు మన అవసరతలను గూర్చియు ఏమి బోధించగలవు.

ఎ) మత్తయి 6 : 8

బి) కీర్తనలు 50 : 15

4. ఎట్టిది క్రైస్తవుని అత్యంత ప్రమాద పరిస్థితి యందుంచును ?

5. 1 థెస్స. 5 : 18 ప్రకారము ప్రతి విషయమునందును కృతజ్ఞతా స్తుతులు చెల్లించ వలసి యున్నది. అనగా మన జీవితమునందు ........................ మరియు ........................ నందు కూడా.

6. క్లిష్ట పరిస్థితులయందు మన మొదటి స్పందన ఏమై యుండవలసి యున్నది ?

7. ప్రార్థనను గూర్చిన కొన్ని ప్రాథమిక సూత్రములను మనము కల్గియున్నాము. ఈ క్రింది వచనము ద్వారా వాటిని క్లుప్తముగా వివరించుము.

ఎ) 1 థెస్స. 5 : 17

బి) మత్తయి 6 : 7

సి) నిర్గమ 33 : 11

8. నీ ప్రార్థనా జీవితము ఆటంకపరచు విధానపు జాబితాను తెల్పుము.

ఎ)

బి)

సి)

డి)

ఇ)

ఎఫ్)

9. నీ ప్రార్థన క్రమపరచుటకు సహాయపడు రెండు మార్గములేవి ?

ఎ)

బి)

10. దేవుడు నీ ప్రార్థనలకు జవాబిచ్చును. కాని ఎల్లప్పుడూ మనమూహించునట్లుగా కాదు. కొన్నిసార్లు ఆయన ________ లేక ________ సమాధానమిచ్చును.

11. విగ్రహములను గాని ఇతర మనుష్యులనుగాని పూజింపకూడదని మనుష్యుడు హెచ్చరించబడి యున్నాడు. 1 తిమోథీ 2 : 5 నందలి సత్యపు వెలుగులో దీనిని వివరించుము.

12. ఈ పాఠము యొక్క ప్రధాన ఉద్దేశ్యమును క్లుప్తముగా వివరించుము.

13. కంఠత వాక్యములు : (ఈ వచనములను ఈ కాగితమునకు వెనుక వైపు వ్రాయుము).



1 తిమోతి 2 : 5

1 థెస్స. 5 : 17

కీర్తనలు 50 : 15

1 సమూయేలు 12 : 23

14. తప్పొప్పులను గుర్తించుము :

1. విగ్రహములను, పరిశుద్ధులను లేక ఇతర మనుష్యులను మానవుడు పూజింపవలెను. తప్పు/ఒప్పు
2. మంచి ప్రార్థనలు ఇతరుచే వ్రాయబడినవి మరియు నీతో పలుకబడినవి. తప్పు/ఒప్పు
3. నియమిత సమమయునందును నియమిత రూపములోను ప్రార్థన ఉండవలెను. తప్పు/ఒప్పు
4. నీ క్రింద పరిచర్య యందున్న వారికి దేవునితో ఎక్కువ అధికమైన అనుకూలత మరియు ప్రార్థన యందు గొప్ప ఫలితములుండును. తప్పు/ఒప్పు

ఈ పాఠము నందు గాని మరి వేటి యందైనను నీకున్న సందేహములను ఈ క్రింద తెలియ చేయుము.